సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 16 మే 2024
పేజీలు : 8


## అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



### అందరికీ మేలు జరగాలని కోరుకున్న పైలెట్

తాండూరు మేజర్ న్యూస్ (మే 15): తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బుధవారం నాడు కేరళ రాష్ట్రంలోని శబరి లో గల అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. కొన్నేళ్ల నుంచి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అయ్యప్ప స్వామి వారినీ దర్శించుకుంటున్నారు. గత డిసెంబర్‌లో శాసన సభ ఎన్నికలు ఉండడంతో అయ్యప్ప స్వామి వారినీ దర్శించుకోలేకపోయారు. ఇప్పుడు శబరిలో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించడంతో పైలెట్ తన మిత్రులతో కలసి అయ్యప్ప స్వామి వారినీ దర్శించుకున్నారు. తాండూరు ప్రాంతంతో పాటు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన మిత్రులు పేర్కొన్నారు.

# చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదు..



అక్రమ నిర్మాణాలను జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం


అధికారులతో మాట్లాడుతున్న స్థానిక ప్రజలు

- చెరువులను కబ్జా చేస్తే చెరసాలకు వెళ్లడం ఖాయం
- సంయుక్తంగా కూల్చివేతలు చేపట్టిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు
- అక్రమార్కులు ఎవరైన సరే మళ్ళీ పునరావృతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: రెవన్యూ, ఇరిగేషన్ అధికారులు
- సూర్య కథనానికి స్పందించిన అధికారులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 15): చెరువులను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్ద చెరువు కబ్జాదారులను డి.ఈ ఉషారాణి హెచ్చరించారు. ఈ మేరకు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు కబ్జాలపై ఎట్టకేలకు అధికార యంత్రాంగం స్పందించి ఆక్రమణలను నేలమట్టం చేయించారు. కబ్జాకోర్ చేతుల్లో పెద్ద చెరువుఅనే శీర్షికన శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించారు. ఇరిగేషన్ డీఇ ఉషారాణి పర్యవేక్షణలో జేసీబీ యంత్రం సాయంతో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశారు. గత కొన్ని నెలల క్రితమే చెరువు స్థలం ఆక్రమణలపై పత్రికలలో వార్తలు ప్రచురితం కాగ అధికారులు అప్పట్లో కూల్చివేతలు చేపట్టి ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయించారు. అయినా భూకబ్జాదారులు వెనకడుగు వేయకుండా ఎన్నికలను అదునుగా తీసుకొని సందట్లో సడేమిలాగా కొన్ని రోజుల నుంచి చెరువు ఎఫ్‌టిఎల్‌లో మళ్ళీ మట్టి పోయించి అక్రమంగా రేకుల గదులు నిర్మించి దర్జాగా కబ్జాలకు పాల్పడ్డారు. ఇదే విష యాన్ని 'సూర్య దినపత్రిక' లో ప్రస్తావించి ప్రచురించడంతో ఇన్ని రోజులు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఎన్నికల అనంతరంకూల్చివేస్తామని చెప్పారు. అన్నట్లుగానే ఆఘమేఘాలపై కూల్చివేతలు చేపట్టారు. మిగతా 5లో

# రెండో అంకం కూడ ముగిసింది.. స్థానిక సమరమే తరువాయి..!

- రాష్ట్రంలో అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలు ముగిసినా ప్రత్యేకాధికారుల పాలనలోనే గ్రామపంచాయతిలు
- రెండు ప్రధాన ఎన్నికల పూర్తితో లోకల్‌బాడీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న యువతరం
- ప్రభుత్వం కులగణన అయ్యాకే స్థానిక రిజర్వేషన్ల ఖరారు చేస్తుందా లేక పాత
- రిజర్వేషన్లతోనే ఎన్నికలా అంటూ ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ
- ప్రభుత్వం రిజర్వేషన్ల ఖరారుకు కులగణన చేయాల్సి వస్తే మరో 6నెలలు ప్రత్యేక అధికారుల పాలన తప్పదంటున్న విశ్లేషకులు


జర్పులతాండ గ్రామపంచాయతి కార్యాలయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 14): తెలంగాణలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ముగిసి రెండు ప్రధాన అంకాలు పూర్తయ్యాయి. ఇక తరువాయి గ్రామపంచాయతి, స్థానిక సంస్థల ఎన్నికల సమరమే మిగిలివుండడంతో లోకల్‌బాడీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని సర్పంచ్, ఎంపిటిసి బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహులు, కొన్ని గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు వెయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. 2019 జనవరి 25న గ్రామపంచాయతి ఎన్నికలు జరుగగా సర్పంచ్‌లు, వార్డుసభ్యులుగా ఎన్నికైనవారి పదవీకాలం ఈ యేడాది ఫిబ్రవరి 2నాటికి పూర్తయింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతిలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామపంచాయతి ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో స్థానిక సంస్థలు, గ్రామపంచాయతి ఎన్నికల బరిలో నిలువాలనుకుంటున్న యువత గత అసెంబ్లీ ఎన్నికలు మొదలు మొన్నటి పార్లమెంట్ ఎన్నికల వరకు గ్రామాలలో అత్యంత ఉత్సాహంతో పనిచేసి తమ ప్రాబల్యాన్ని పెంచుకునే ప్రయత్నంగావించారు. అదే విధంగా గత ప్రభుత్వహాయంలో అమలుచేసిన కొత్త పంచాయతిరాజ్ చట్టంతో మిగతా 4లో

# ఓటు హక్కును వినియోగించుకోనివారిమీద కఠినంగా వ్యవహరించాలి

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో గౌరవ ం,ప్రాధాన్యత ఉందని, ఆలాంటి ఓటు హక్కును ఓటర్లు పూర్తిగా సద్విని యోగం చేసుకోకపోవడం ఎంతో సిగ్గుచేటని, అనారోగ్య కారణంవల్ల ఓటు హక్కును వినియోగిం చుకోకపోతే,అందుకు పెద్దగా తప్పులేదని, అన్ని అవయవాలు బాగా ఉండి, స్థానికంగా ఉంటూ, ఇంటికి కొద్ది దూరంలోనే పోలింగ్ కేంద్రం ఉన్నప్పటికి,తమ విలువైన ఓటును వేయకపోవడం ప్రజాసామ్యానికే మాయనిమచ్చ అనిఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్,ప్రముఖ సంఘ సేవకులు బింగి నరేందర్ గౌడ్ అన్నారు. ఒక్క ఓటుతో నియంత పాలననుకూడ అంతం చేసేందుకు ఎంతో దోహదం చేస్తుందని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు విలువ ఓ ప్రజాయుధంలాంటిదని,ఆలాంటి ఓటు ఆయుధాన్ని సకాలంలో ఓటర్లు సద్వినియోగం చేసుకోకపోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. ఓటు విలువ తెలుసుకుని ఓటర్లు ఏన్నికల సమయంలో తప్పని సరిగ్గా పోలింగ్ బూత్‌కువెళ్ళి తమ ఓటును సద్వినియోగం చేసుకోవల్సింది పోయి, తమకేమి పట్టనట్లుగా ఓటు హక్కును వినియోగించు కోకపోవడం ఎంతో దురదృష్టకరమైన విషయమని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇతర దేశాల ఓటు విలువకన్న భారతదేశంలో ఉన్న ఓటుకు ఎంతో గొప్ప విలువ ఉందని ఆయన చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుకూడ ఇకనుంచి ఏవరైనా ఏన్నికల్లో తమ ఓటును వేయిం చుకోలేదే,ఆలాంటి వారి ఇళ్ళకు స్థానిక పోలీసులను, స్థానిక అంగన్‌వాడి టీచర్‌ను, బల్దియా, వాటర్‌వర్క్స్,విద్యుత్ ,రెవెన్యూ అధికారులంతాకల్సి ఓటు వేయని ఓటర్‌నుకల్సి పూర్తిగా విచారిస్తేనే, వాస్తవాలు బయటపడడమేగాక, భవిష్యత్తులో వీరికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలద్వారా అంది లాభాలనుకూడ అడ్డుకుంటామని వారిని హెచ్చరిస్తే, సగం మేరకు ఓటర్లు తప్పని సరిగ్గా పోలింగ్ బూత్‌కువచ్చి,తమ ఓటును వినియోగిం చుకుంటారని ఆయన చెప్పారు. ప్రభుత్వంనుంచి ఏదైన లబ్ది పొందాలనుకుంటే, ఆలాంటి వారికి ఏన్నికల్లో ఓటు వేసిన వారికే తగిన లబ్ది చేకూరుతుందని,రుణాలుకూడ ఆలాంటి వారికే అందజేయడం జరుగుతుందని వివరించవల్సిన అవసరం ఎంతో ఉందని బింగి నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో విలువ ఉందని, ఈ ఓటు నియంత పాలనను అంతంచేసే గొప్ప వజ్రాయుధంఅని ఆయన అభివర్ణించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే, తమవద్దనున్న ఓటును తప్పని సరిగ్గా పూర్తిగా సద్వినియోగం చేసుకుని ,ఓటు విలువను కాపాడాలని ఆయన కోరారు. .

# రెనోవా బీబీ క్యాన్సర్ హాస్పిటల్, క్యాన్సర్ చికిత్సలో ఒక నూతన అధ్యాయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలోని లంగర్హౌస్, సనత్నగర్, కొంపల్లి, బంజారాహిల్స్ మరియు ఖర్ఖానా లలో మల్టీ స్పెషాలిటీ మరియు ఆంకాలజీ చైన్ హాస్పిటల్స్ కలిగి ఉన్న రెనోవా హాస్పిటల్స్ గ్రూప్,మరో క్యాన్సర్ కేర్ హాస్పిటల్ను ప్రారంభించినట్లు తెలిపింది. మలక్ పేట లోని బీబీ హాస్పిటల్ తో ఈ మేరకు ఒప్పందం చేసుకున్నట్లు, ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న 'బీబీ క్యాన్సర్ హాస్పిటల్' ను అత్యాధునిక క్యాన్సర్ సంరక్షణ సౌకర్యాలతో అభివృఎద్ధి చేసి రెనోవా బీబీ క్యాన్సర్ హాస్పిటల్ గా ప్రారంభించినట్టు రెనోవా యాజమాన్యం ప్రకటించింది. మలక్పేట లోని గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ రోడ్ లో ఉన్న బీబీ క్యాన్సర్ హాస్పిటల్ లో మే 15 వ తేదీన సాయంత్రం 3 గంటలకు ఒప్పందం పై సంతకాలు చేసి, వైద్య సేవలు ప్రారంభించి నట్లు రెనోవా గ్రూప్ తెలిపింది.కార్యక్రమానికి హాజరైన రెనోవా గ్రూప్ హాస్పిటల్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెనోవా హాస్పిటల్స్ గ్రూప్ విస్తరణలో భాగంగా, మలక్పేటలోని 'బీబీ ఆంకాలజీ సెంటర్' ను అభివృ ఎద్ధి చేయనున్నామని తెలిపారు. ఈ కేంద్రం భారతదేశంలో రెనోవా గ్రూప్ యొక్క 9వ కేంద్రంగానూ 5వ ఆంకాలజీ కేంద్రం గానూ ఉండనుందని చెప్పారు. ఇది ప్రజలకు ఆదర్శప్రాయమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం వైపుగా తమ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని ఆయన అన్నారు. అధిక నాణ్యత కలిగిన వైద్య సంరక్షణ ప్రాముఖ్యతను విస్తరించడానికి ఉత్తమ సేవల ద్వారా రోగుల శ్రేయస్సును మెరుగుపరచడానికి రెనోవా నిరంతరం కృఎషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణల పట్ల రెనోవా యాజమాన్యం నిబద్ధత కలిగిఉందనీ, ఇన్ఫ్రా పరంగా తమ సెంటర్స్ లలో వైద్య సౌకర్యాలను పెంపొం దించ డానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. మరీ ముఖ్యంగా రేడియేషన్ న్యూక్లియర్ మెడిసిన్ లలో తాజా సాంకేతికత అభివృఎద్ధి కోసం తాజాగా 40 కోట్లు పెట్టుబడి పెట్టనున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మే15 వ తేదీ నుంచి ఈ కేంద్రం లో వైద్య సేవలను రెనోవా బీబీ క్యాన్సర్ హాస్పిటల్ పేరుతో అందించ నున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక త్వరలో విద్యా నగర్‌లో కూడా దుర్గాబాయి దేశముఖ్ హాస్పిటల్ నుండి కూడా రెనోవా గ్రూప్ సేవలు అందు బాటులోకి తేనున్నామని తెలి పారు. భారతదేశం అంతటా అన్ని రాష్ట్రాల్లోని ప్రముఖ నగరాల్లో రెనోవా సేవలు విస్తరించనునట్లుగా ఆయన ప్రకటించారు. కాగా, బీబీ ఆంకాలజీ సెంటర్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ నిస్సార్ (అంతర్జాతీయ రేడియేషన్ అంకాలజిష్ట్) మాట్లాడుతూ, తమ హాస్పిటల్ 1984 లో స్థాపించబడి, దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మొట్టమొదటి ప్రైవేట్ ఆంకాలజీ హాస్పిటల్ గా పేరెన్నికగన్నదనీ, పెరుగుతున్న జనాభాకు అవసరమైన సేవలు అందించడానికి అత్యాధునిక శాస్త్ర, సాంకేతిక సౌకర్యాలతో పెద్ద ఎత్తున అప్గ్రేడ్ చేయవలసిన అవసరం ఉందని భావించి, తమ హాస్పిటల్ యొక్క నిర్మాణ, నిర్వహణ కార్యకలాపాలను దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన రెనోవా గ్రూప్కు అప్పగించడం తమకు సంతోషంగా ఉందని అన్నారు. నగరం లోని దిగువ తెలిపిన ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ బృఎందం ఈ యూనిట్లో రెనోవాతో అనుబంధం కలిగి,రోగుల సేవలకు అందుబాటు లో ఉంటారని రెనోవా యాజమాన్యం ఈ సందర్భంగా తెలిపింది. డాక్టర్ యు. అజాద్ చంద్రశేఖర్ - సర్జికల్ ఆంకాలజిస్ట్ (ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంసీహెచ్ (సర్జికల్ ఆంకాలజీ); డాక్టర్ కె. సయ్యద్ అక్రమ్ - రేడియేషన్ ఆంకాలజీ ఎండీ (రేడియేషన్ ఆంకాలజీ); డాక్టర్ టి. విశాల్ - మెడికల్ ఆంకాలజిస్ట్ (ఎంబీబీఎస్), ఎండీ, డీఎం (మెడికల్ ఆంకాలజీ),ఈ కార్యక్రమంలో పలువురు అతిథులతో పాటు రెనోవా హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్దీవర్ కిరణ్, రెనోవా గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జనార్ధన్, డా. రవి కుమార్ రెడ్డి (సర్జికల్ ఆంకాలజీ విభాగం), డా.రాకేష్ కుమార్, (సర్జికల్ ఆంకాలజీ విభాగం), డా.నదీమ్ అహ్మద్ (మెడికల్ ఆంకాలజీ విభాగం), డా.శంకర్ గౌడ్ (రేడియేషన్ ఆంకాలజీ విభాగం), డా.మహమ్మద్ అబ్దుల్ అజీమ్ (రేడియేషన్ ఆంకాలజీ విభాగం), డా.ఎన్. గౌతమి (రేడియేషన్ ఆంకాలజీ విభాగం) వారు పాల్గొన్నారు.కాగా, రెనోవా యాజమాన్యం ఇప్పటికే దిగువ ప్రాంతాలలో తమ హాస్పిటల్స్ కలిగి ఉంది. 1. రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్ - ఖర్ఖానా హైదరాబాద్,2. రెనోవా క్యాన్సర్ సెంటర్ , రినోవా సెంచరీ హాస్పిటల్ - బంజారాహిల్స్, హైదరాబాద్3. రెనోవా క్యాన్సర్ సెంటర్ (ఆర్.హెచ్.ఎల్) జైపూర్, 4. రెనోవా క్యాన్సర్ సెంటర్ (హరీష్) - అల్వార్, 5. రెనోవా హాస్పిటల్స్ - లంగర్ హౌజ్ (మల్టీస్పెక్), 6. రెనోవా (ఎన్ఐజీఎల్) హాస్పిటల్స్ - బంజారాహిల్స్ (మల్టీస్పెక్), 7. రెనోవా నీలిమా హాస్పిటల్స్ - సనత్నగర్ (మల్టీస్పెక్),8. రెనోవా హాస్పిటల్స్ - కొంపల్లి




## నాంపల్లి నియోజకవర్గంలోని నెం.129 పోలింగ్ బూత్‌లో ఓటర్ల పేర్ల తొలగింపుపై బిజెపి నేత కె. పవన్‌కుమార్ వాగ్వివాదం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః సోమవారం జరిగిన లోక్‌సభ ఏన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నాంపల్లి నియోజకవర్గంలో నెం. 129 పోలింగ్ బూత్‌లో ఒక్కసారిగా 30 ఓట్లను తొలగించడంపట్ల బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ పోలింగ్ కేంద్రంపట్ల బి.ఎల్.ఓ. అధికారిమీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ఓటర్ లిస్టులో తమ పేర్లు లేకపోవడంతో వారు తీవ్ర షాక్‌కు గురిఅయ్యారు. బి.ఎల్.ఓ. అధికార,సిబ్బందిసైతం తమ ఇంటికివచ్చినప్పుడు, తమకు చెందిన సొంత ఇంట్లో ఉంటున్నట్లు వారికి పూర్తి సమాచారం అందించినప్పటికి,చివరికి ఓటర్ లిస్టులో తమ పేర్లు గల్లంతు కావడం ఎంతవరకు సమంజసమని ఓటర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఏన్నికల సమయంలో ఉన్న తమ పేర్లను లోక్‌సభ ఏన్నికల్లో ఏందుకు ఓటర్ లిస్టునుంచి తమ పేర్లను తొలగించారని వారు బి.ఎల్.ఓ. అధికారిని ప్రశ్నించారు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆయన బి.ఎల్.ఓ. అధికారిమీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కేవలం హిందూవుల ఓట్లను ఓటర్ లిస్టునుంచి తొలగిస్తున్నారని, 129 పోలింగ్ బూత్‌నుంచే 30మంది ఓటర్ల పేర్లను తొలగించారని, ఈ విషయాన్ని తాము సీరియస్‌గా తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బల్దియా కమీషనర్ ఈ విషయంపై వెంటనే స్పందించాలని,పూర్తి విచారణ అయిన తర్వాతకూడ ఓటర్ లిస్టునుంచి ఓటర్ల పేర్లను తొలగింపు విషయంలో ఏలాంటి చర్యలు తీసుకుంటారని ఆయన బల్దియా కమీషనర్‌ను డిమాండ్ చేశారు. నాంపల్లి నియోజకవర్గంలో ప్రతి సారి అసెంబ్లీ,లోక్‌సభ, ఏన్నికల్లో అత్యధికంగా స్థానికంగాఉన్న హిందూవుల పేర్లను ఓటర్ లిస్టునుంచి తొలగిస్తున్నారని,ఇది మంచి పద్దతి కాదని, బి.ఎల్.ఓ.లు తమ పద్ధతులను మార్చుకోవాలని,లేనిచో,ఓటర్లే మీ భరతం పడతారని,కేవలం స్థానిక ప్రజా ప్రతినిధుల వత్తిడి మేరకు మీరు కావాలనే హిందూవుల పేర్లను ఓటర్ లిస్టునుంచి తొలగిస్తున్నారని, ఇకనుంచి ఏమాత్రం సహించేదిలేదని,బల్దియా కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించి, ధర్నా చేస్తామని కొల్లూరు పవన్‌కుమార్ హెచ్చరించారు.

## యునెస్కో యొక్క గ్రీనింగ్ ఎడ్యుకేషన్ పార్టనర్షిప్లో చేరిన మహీంద్రా విశ్వవిద్యాలయం

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రీన్నింగ్ ఎడ్యుకేషన్ పార్టనర్షిప్లో భాగం కావడానికి ఐక్యరాజ్యసమితి యొక్క విద్య, వైజ్ఞానిక మరియు సాంస్కృఎతిక సంస్థ (యునెస్కో)తో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మహీంద్రా విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఇది విద్య ద్వారా వాతావరణ మార్పులపై చర్య తీసుకోవాల్సిన అత్యవసర అవసరాన్ని తీర్చే లక్ష్యంతో ఉంటుంది. ప్రస్తుత విద్యా వ్యవస్థలు , పాఠ్యాంశాలలో వాతావరణ మార్పులను ఏకీకృఎతం చేయడం ద్వారా భాగస్వామ్యం సమగ్ర విధానాన్ని తీసుకుంటుంది. భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర సంస్థలకు ఇది ఒక నమూనాగా ఉపయోగపడుతుంది. వాతావరణ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన విజ్ఞానం, నైపుణ్యాలు వైఖరులతో అభ్యాసకులను సన్నద్ధం చేసే ప్రపంచ ప్రయత్నంలో గ్రీనింగ్ ఎడ్యుకేషన్ పార్టనర్షిప్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదూరి మాట్లాడుతూ విద్య అనేది మార్పుకు శక్తివంతమైన ఉత్ప్రేరకం. వాతావరణ విద్యను మన పాఠ్యాంశాలు మరియు అభ్యాస వాతావరణం లో ఏకీకృఎతం చేయడం ద్వారా, అర్ధవంతమైన చర్యను చేపట్టేందుకు సన్నద్ధమైన కొత్త తరం వాతావరణ ఛాంపియన్లను మేము ప్రేరేపించగలము. గ్రీనింగ్ ఎడ్యుకేషన్ పార్టనర్షిప్లో భాగం కావడానికి యునెస్కోతో మా భాగస్వామ్యం వాతావరణ మార్పుల సమస్యను పరిష్కరించడానికి అవసరమైన సాధనాలతో అభ్యాసకులను సన్నద్ధం చేయడంలో మా అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుందని అన్నారు. గ్రీనింగ్ ఎడ్యుకేషన్ పార్టనర్షిప్ వాతావరణ స్పృఎహ కలిగిన తరాన్ని రూపొందించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. వినూత్న విద్యా కార్యక్రమాలు, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ కార్యక్రమాల ద్వారా, వాతావరణ మార్పుపై పోరాటంలో మేము గణనీయమైన ప్రభావాన్ని చూపగలమని మహీంద్రా విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ సస్టైనబిలిటీ హెడ్ అనిర్బన్ ఘోష్ అన్నారు.

## నూతన అధ్యక్షుడిగా బీమా రాజు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ;మనసురాబాద్ లోని డబుల్ బెడ్ రూమ్ అధ్యక్ష ఎన్నికల్లో భీమరాజు రెండవసారి ఎన్నికైనారు. బుధవారం ఎన్నికల జరగ్గా మొత్తము 200ఓటర్లు ఉండగా 191ఓట్లు పోలవగా గుంజ బాలరాజు కు 58 ఓట్లుగండి కోట భీమా రాజు కు91ఓట్లు, జగన్నాథం గంగయ్య కు 42ఓట్లు పోలయ్యాయి, 33ఓట్ల ఆధిక్యంలో గెలిచిన భీమా రాజురెండో స్థానం లో బాలరాజు...మూడో స్థానంతో గంగయ్య సరిపెట్టుకున్నారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భీమ రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో తాను చేసిన అబివృఎద్ధి నన్ను గెలిపించాయని.ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారుల సహాకారంతో మరింత అబివృద్ధి చేస్తామని తెలిపారు.

# టాబ్స్ పంపిణీ చేసిన ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** బుధవారం పరిపాలన భవనంలో పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్ అండ్ పీజీ సెంటర్ లకు చెందిన శారీరక వికలాంగుల విద్యార్థులకు ముడున్నర లక్షలు విలువ చేసే టాబ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్ మాట్లాడుతూ, విద్యార్థులు టాబ్స్ ఉపయోగించి, సాంకేతికను అందిపుచుకొని ఈ పోటీ ప్రపంచం లో అందరితో సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డా చంద్ర కిరణ్, డాక్టర్ బషీర్ అహ్మద్, డాక్టర్ అంకం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పీయూలో లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో జనసిస్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టంను క్యాంపస్ కనెక్ట్ అని యాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చారు. బుధవారం వీసీ చాంబర్‌లో క్యాంపస్ కనెక్ట్ యాప్‌ను ఉప కులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ ఆవిష్కరించారు. విసి వివరాలు తెలుపుతూ,ఈ యాప్ ద్వారా లైబ్రరీలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయి? ఏ బుక్ ఎవరి దగ్గర ఉన్నది అని, స్టాక్ ఎంట్రీ లో వివిధ పుస్తకాలు మొదలగు విషయాలన్నీ ప్రతి విద్యార్థికి ఖచ్చితమైన సమాచారము అందుబాటులో ఉంటుందని అన్నారు. విద్యార్థి సమయం ఆదావుతుందని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, లైబ్రరీ కోఆర్డినేటర్ డాక్టర్ అనురాధ రెడ్డి, ప్రిన్సిపల్స్ డాక్టర్ చంద్ర కిరణ్ , డాక్టర్ అంకం భాస్కర్, యాప్ రూపకర్త విక్రమ్ రెడ్డి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన కమ్మరి ఆంజనేయులు (50) మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం కింద పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన కమ్మరి ఆంజనేయులు మృతి చెందడంతో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో ఆ కుటుం బానికి 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వాడి యల్ గ్రామానికి చెందిన పాప కంటి కిష్టమ్మ అనారో గ్యంతో మంగళ వారం సాయంత్రం మరణించారు విష యం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి మృతురాలికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కృష్ణమ్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు తెలిపారు అనంతరం కృష్ణమ్మ అంతక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లయ్య రమేష్ నజీర్ సాదిక్ మల్లయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఉద్యోగి స్పూర్తిదాయక బాధ్యతల నిర్వహణతోనే ఎన్నికలు విజయవంతం

**- జిల్లా కలెక్టర్ పిఉదయ్ కుమార్**





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా నిర్వహించడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తమవంతు బాధ్యతలను సమర్థవంతంగా స్పూర్తిదాయకంగా నిర్వహించడంతోనే నాగర్ కర్నూల్ లోక్ సభ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయగలిగామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడంతో ఎన్నికల అధికారులు సిబ్బంది బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమన్వయం, సమిష్టి కృషి వల్లనే జిల్లాలో ఎన్నికలు విజయవంతం అయ్యాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి మే 14వ తేదీ మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంల భద్రపరిచే ప్రక్రియ వరకు ఎన్నికల నిర్వహణలో వనపర్తి, గద్వాల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లాల నోడల్ అధికారులు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్వోల సహాయ, సహకారాల సమిష్టి భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయగలిగామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమని ఆయన అన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ విభాగం నోడల్ అధికారులు సిబ్బందికి మంచి శిక్షణను అందజేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించడంలో కీలక భాగ్యస్వామ్యం సాధించారని ఆయన తెలిపారు. ఎన్నికల సిబ్బందికి అన్ని వసతులు కల్పించడం, నాణ్యమైన భోజనాన్ని అందించడంలో అధికార యంత్రాంగం సఫలీకృతమైందన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగ్యస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల ఎన్నికల నోడల్ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొతులగిద్దెలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ, శ్రీ శ్రీ ఈదమ్మ అవ్వ జాతరలో పాల్గొన్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోతు లగిద్దె గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ, శ్రీశ్రీ ఈదమ్మ అవ్వ జాతర సందర్భంగా బండ్ల చంద్ర శేఖర్ రెడ్డికి ఘనస్వా గతం పలికి శాలువాతో సన్మానించిన గ్రామస్తుల తరువాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట రమేష్ రెడ్డీ, ఆనంద్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కోతులగిద్దె గ్రామస్తులు కరెప్ప, శ్రీనివాసరావు,రంగన్న, గోవిందు, విరుబాబు, పిబి తిమ్మప్ప, జాన్, రంగస్వామి మరియు ధరూర్ మండల్ నాయకులు కోతులగిద్దె గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధ బలగాల అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి పశ్చిమ బెంగాల్ కు వెళ్తున్న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి బుధవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలు సమన్వయంతో పనిచేయడం ద్వారా ఎలాంటి సంఘట నలు జరగకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చడంలో బందోబస్తు విధులు నిర్వహించిన ఐటిబిపి అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీ సత్కరించిన వారిలో రాము కుమార్ మండల్, ఏసీ/ సీసీడీ ఐటిబిపి, చంద్ర కాంత బిస్వాస్, ఇంటలిజెన్స్, ఐటిబిపి, పివి స్వామి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని సందర్శించిన స్టేట్ టీం అధికారులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి యూనిసెఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి మిస్ సిమ్రాన్, స్టేట్ టీం నుండి సౌజన్య రవి నాయుడు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శశికళ పూల బొకేతో ఆహ్వానం పలికారు. అనీమీయ ముక్త్ భారత్ గురించి పలు సబ్ సెంటర్‌లను సందర్శించారు. ముఖ్యంగా ఎనీమియా ముక్త్ భారత్ ప్రోగ్రాం సమీక్షించుటకు గాను జమ్మిచేడ్, ధరూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ఆరు నెలల నుండి 49 సంవత్సరముల వరకు వారిలో రక్తహీనత రాకుండగా ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్ ఎలా వాడుతున్నారు అనగా ఐ ఎఫ్ఏ టాబ్లెట్లు, ఎఫ్ఏ సిరప్ లను, నులుపురుగుల మాత్రలు, ఆల్బం డజోల్ మాత్రలు ఎలా వాడుతున్నారు అనే దిశగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లను, అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్రవంతి డాక్టర్ రాజు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏంజెల్, ఎం పి హెచ్ ఈ ఓ రవీందర్, సూపర్వైజర్ విజయ భాస్కర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, మక్బూద్, ఏఎన్ఎం కవిత, శోభారాణి పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ

## నూతన కమిటీ చైర్మన్‌గా దాయి నరేష్ యాదవ్





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 15 ): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన దేవాలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ గా వులకంటి వెంకటరామ్ రెడ్డి, కమిటీ సభ్యులుగా వెంకటవురం ఆచారి, తాళ్లపల్లి జంగయ్య, బొాదాసు జంగయ్య, పంది మహేందర్, కాటం కృష్ణ, భేగరి జైపాల్ కల్పన, బల్జా శ్రీశైలం, గోరిగే అజయ్, పొట్లచెరువు రాఖేష్, సుంకరి శివ, దాసరి నర్సింహ, మంగలి చిన్న బాలయ్య, ఆండేకార్ దేవేందర్, బట్టి యాదగిరి, తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శ్రీ లక్ష్మి నరసింహస్వామీ దేవాలయ కమిటీ పెద్దల,గ్రామస్థుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. భక్తి,శ్రద్ధలతో ఆలయ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. దేవాలయ అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతామని చెప్పారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామీ దేవాలయాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సాయ,శక్తుల కృషి చేస్తానని చెప్పారు. జాతర ఉత్సవాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వంగేటి తిరుమల్ రెడ్డి, ధనంజయ్, గొరిగే కుమార్, ప్రభాకర్ గౌడ్, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, తాళ్ళపల్లి వెంకటేష్, తదితరులను సలహాదారులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ వులకంటి వెంకటరామ్ రెడ్డి, కమిటీ సభ్యులను కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తాళ్ళపల్లి చిన్న, తుమ్మటి శ్రీశైలం యాదవ్, వంగేటి మధుసుధన్ రెడ్డి, నల్లబోలు రంగారెడ్డి, తోట్ల శేకర్ రెడ్డి, సంగిరెడ్డి భూపతి రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసుదేవ్‌పూర్‌లో వివాహిత మహిళ అధృశ్యం - కేసు నమోదు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 15): కడ్తాల్ మండలం వాసుదేవ్‌పూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ అధృశ్యానికి గురైనట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వాసు దేవ్‌పూర్‌కు చెందిన పాత్లావత్ రజిత (31) ఈనెల 14న సాయంత్రం 7-30గంటల సమయంలో తన భర్తతో గొడవపడి 7యేండ్ల కుమార్తే నక్షత్రను తీసుకొని ఇంట్లో ఎవరికి చెప్పకుండ ఎక్కడికో వెళ్ళిపోయిందని తెలిపారు.మె ఆచూకి గురించి చుట్టుపక్కల వారి ఇండ్లతో పాటు బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకి లభించకపోవడంతో బుధవారం రజిత భర్త చత్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

# తెలంగాణలో బీజేపీ ప్రభంజనం

▶▶ మెజార్టీ స్థానాలు బిజెపివే ▶▶ బీజేపీకి ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు

▶▶ ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 15): ఎన్నికల ప్రారంభం మొదలు పోలింగ్ వరకు అవిశ్రాంతంగా, నిస్వార్ధంగా పనిచేసిన బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను బీజేపీ గెలవబోతున్నదని పేర్కొన్నారు. ప్రజలందరూ బిజెపి అభ్యర్థుల గెలుపుకైతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారని అన్నారు. అవినీతి రహిత సమాజం కోసం యువత మోదీ నాయకత్వం కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మృతి

**- చేపల వళ కాళ్లకు చుట్టుకోవడంతో ఊపిరాడక నీటిలో మునిగి మృతి**

**- భార్య ఫిర్యాదుతో కేసు నమోదు : ఎస్ఐ విట్టల్ రెడ్డి**



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 15): చేపలు పట్టడానికి వెళ్లిన ఓ వ్యక్తి మృత్తి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్‌లో చుట్టు చేసుకుంది.ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం... రాంపూర్ గ్రామనికి చిండిన డెప్పు రాజు నాయక్ మృతుడు45 సంవత్సరాలు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం సాయంత్రం గ్రామ శివారులో ఉన్న ఓ నీటి గుంతలో చేపల కోసం వల వేసి ఉంచాడు. బుధవారం ఉదయం 7గంటల ప్రాంతంలో చేపల కోసం వేసిన వలను తీసుకవస్తానని భార్య సావిత్రిబాయికి చెప్పి ఇంటి నుండి బయల్దేరి వెళ్లాడు. నీటి గుంత వద్ద చేపల వల తీస్తుండగా రాజునాయక్ ప్రమాద వశాత్తు నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. గమనించిన రాజు నాయక్ సోదరుడు రమేష్ ఇంట్లోవాళ్లకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి మార్చారు. మృతుని భార్య సావిత్రిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

# క్రూరంగా పశువుల రవాణా, ఒకరి అరెస్టు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 15) : క్రూరమైన పద్దతితో పశువులను తరలిస్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలిసు స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం...పోలీసు స్టేషన్ పరిధి హైద్రాబాద్ వరంగల్ జాతీయ రహదారి అన్నోజిగూడ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బందికి వరంగల్ వైపు నుంచి వచ్చిన బొలెరో వాహనంపై అనుమానం రావడంతో ఆపారు. పోలీసులను చూసిన వాహన డ్రైవర్ పారిపోతుండగా వెంబండించి పట్టుకున్నారు. వాహనంలో ఎలాంటి ఆహారం, నీళ్లు లేకుండా ఉన్న 13 మగదూడలు, 4 ఆడ దూడలను గుర్తించి గోశాలకు తరలించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా చోడవరం మండలం మైచెర్లపాలెం గ్రామానికి చెందిన డ్రైవర్ మైచర్ల మనీంద్ర(25)ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వాహనంలో తరలిస్తున్న పశువులను శ్రీకాకుళం జిల్లా నారన్నపేట మండలంలో కొనుగోలు చేసి నగరంలోని బహుదూర్ పూర్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# రెండో అంకం కూడ ముగిసింది.. స్థానిక సమరమే తరువాయి..!

***మొదటిపేజీ తరువాయి...*** ప్రజలకు అనుకున్న విధంగా మేలు చేయలేకపోయామని, ఈ దఫా ఎన్నికల్లో గెలిపిస్తే గతంలో కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామంటూ మండలంలోని చాల గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు సైతం బరిలో నిల్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కులగణన అయ్యాకే స్థానిక సంస్థలు, గ్రామపంచాయతి ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు చేస్తారా లేక పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా అన్న విషయంపై స్పష్టత లేకపోవడంతో అటు బరిలో నిలువాలనుకుంటున్నవారితో పాటు ఇటు ఓటర్లు మీమాంసలో మగ్గుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 2018 కొత్త పంచాయతిరాజ్ చట్టం ప్రకారం ప్రభుత్వం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ప్రస్తుతం గ్రామస్థాయి, మండలస్థాయి ఎన్నికల్లో పాత రిజర్వేషన్లే కొనసాగుతాయని, ఒకవేళ గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మార్చాలనుకుంటే అందుకు ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి అది ఉభయసభల్లో ఆమోదం పొందడం వంటి ప్రక్రియ పూర్తికావడానికి మరో ఆరేడు నెలల సమయం పట్టవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా కులగణన, బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుడితే ఇప్పట్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు లేనట్లేనన్న వాదనలు కూడ వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా బరిలో నిలిచి ప్రజలకు సేవ చేయాలన్న ఉత్సాహంతో ఉన్న అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీలకు చెందిన పలువురు యువకులు, ఆయా పార్టీలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, గతంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసినవారు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎవరి ఏర్పాట్లలో వారు బిజీ బిజీగా ఉన్నారు.

మాడ్గుల మండలంలో కులాల వారీగా 36019 మంది ఓటర్లు

మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతీల పరిధిలో 2018 సెప్టెంబర్ 11 నాటికి 48వేల939 జనాభా కాగా 36వేల 19మంది ఓటర్లు ఉన్నారు.వీరిలో ఎస్టీ ఓటర్లు 6092మంది, ఎస్సీ ఓటర్లు 7757మంది, బిసి ఓటర్లు 17454మంది, ఇతర సామాజికవర్గ ఓటర్లు 4716మందితో కలిపి మొత్తంగా 36వేల 19మంది ఓటర్లు ఉన్నారు. కాగా సామాజికవర్గాల వారీగా అందుగులలో 33 ఎస్టీ, 213మంది ఎస్సీ ఓటర్లు, 678మంది బిసి ఓటర్లు, ఇతర సామాజికవర్గాలకు చెందిన 20మందితో కలిపి 944మంది ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా అన్నెబోయిన్‌పల్లిలో ఇద్దరు ఎస్టీ, 241మంది ఎస్సీ ఓటర్లు, 402మంది బిసి ఓటర్లు, ఇతర సామాజికవర్గాలకు చెందిన 244మందితో కలిపి 889 మంది, అంతంపేటలో 106 మంది ఎస్సీ, 141మంది బిసి, ఇతర సామాజికవర్గాలకు చెందిన 147మందితో కలిపి 394 మంది ఓటర్లున్నారు.అదే విధంగా అప్పారెడ్డిపల్లిలో 07ఎస్టీ, 313మంది ఎస్సీ ఓటర్లు, 869 మంది బిసి ఓటర్లు, ఇతర సామాజికవర్గాలకు చెందిన 204 మందిఓటర్లతో కలిపి 1393 మంది ఓటర్లున్నారు. ఆర్కపల్లిలో 27ఎస్టీ, 671 మంది ఎస్సీ ఓటర్లు, 892మంది బిసి, ఇతర సామాజికవర్గాలకు చెందిన 225తో కలిపి మొత్తంగా 1815 మంది ఓటర్లున్నారు. అదే విధంగా అవురుపల్లిలో 12 ఎస్టీ, 429 ఎస్సీ, 906 బీసి, 120మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1467మంది ఓటర్లున్నారు. బ్రాహ్మణపల్లిలో 05 ఎస్టీ, 305 ఎస్సీ, 1061 బీసి, 13మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1384మంది, చంద్రాయన్‌పల్లిలో 12 ఎస్టీ, 295 ఎస్సీ, 501 బీసి, 367మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1175 మంది, దొడ్లపహాడ్‌లో ఇద్దరు ఎస్టీ, 104 ఎస్సీ, 877 బీసి, 16మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి మంది 999 మంది ఓటర్లున్నారు. ఫిరోజ్‌నగర్‌లో 104 ఎస్సీ, 467 బీసి, 07మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 306 మంది ఓటర్లున్నారు. గిరికొత్తపల్లిలో 10 ఎస్టీ, 296 ఎస్సీ, 343 బీసి, 255మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 904 మంది ఓటర్లున్నారు. గుడితాండలో 444మంది ఎస్టీ ఓటర్లుండగా ఇర్విన్‌లో 22 ఎస్టీ, 793ఎస్సీ, 1505 బీసి, 472మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 2792మంది ఓటర్లున్నారు. జర్పులతాండలో 362 మంది ఎస్టీ ఓటర్లుండగా జయరాంతాండలో 466మంది ఎస్టీ ఓటర్లు ఉన్నారు. అదే విధంగా కలకొండలొ 278 ఎస్టీ, 316 ఎస్సీ, 932 బీసి, 197 మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1723 మంది ఓటర్లున్నారు. కాశగూడెంలో 197 మంది బీస ఓటర్లున్నారు. అదేవిధంగా కాట్రగానితాండలో 871మంది ఎస్టీ ఓటర్లున్నారు. కూభ్యతాండలో 1076మంది ఎస్టీ ఓటర్లుండగా కొత్త బ్రాహ్మణపల్లిలో 331 ఎస్సీ, 168 బీసి, 603మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1102 మంది ఓటర్లున్నారు. కొల్కులపల్లిలో 105 ఎస్టీ, 683 ఎస్సీ, 1637 బీసి, 332 మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 2757 మంది ఓటర్లున్నారు. మాడ్గులలో 09 ఎస్టీ, 850 ఎస్సీ, 1947 బీసి, 635మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 3441 మంది ఓటర్లున్నారు. నాగిల్లలో 31ఎస్టీ, 618 ఎస్సీ, 1169 బీసి, 153మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1971 మంది ఓటర్లున్నారు. నల్లజెర్వులో 221 ఎస్సీ, 521 బీసి, 92మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 834 మంది ఓటర్లున్నారు. నర్సాయపల్లిలో ఒక ఎస్టీ, 193 ఎస్సీ, 467బీసి, 166మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 827 మంది ఓటర్లున్నారు. నర్సంపల్లిలో 396 ఎస్టీ, 54 ఎస్సీ, 42బీసి, 136మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 628 మంది ఓటర్లున్నారు. అదేవిధంగా పకీరాతాండలో 578మంది ఎస్టీ ఓటర్లుండగా పల్లెతాండలో 379మంది ఎస్టీ ఓటర్లు ఉన్నారు. పల్గుతాండలో 430మంది ఎస్టీ ఓటర్లు ఉండగా రాందుగ్యాలలో 132ఎస్టీ, 79 ఎస్సీ, 147 బీసి, 64మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 422మంది ఓటర్లున్నారు. సంద్రాల్లగడ్డతాండలో 390 ఎస్టీ, ఒక ఎస్సీ, 105 మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 496 మంది ఓటర్లున్నారు. అదే విధంగా సుద్దపల్లిలో 08 ఎస్టీ, 233 ఎస్సీ, 847 బీసి, 24మంది ఇతర సామాజికవర్గ ఓటర్లతో కలిపి 1112మంది ఓటర్లున్నారు.

# చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదు..



అక్రమ నిర్మాణాలను నేల మట్టం చేసిన అధికారులు




గతంలో సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనం

**మొదటిపేజీ తరువాయి...** ఈ కూల్చివేతలలో ఉమ్మడి ఘట్కేసర్ మండల ఇరి గేషన్ ఏఇ పరమేష్, మేడిపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునిత తదితరులు పాల్గొన్నారు. దీనిపై స్థానికులు పలువురు మాట్లాడుతూ... చెరువు ఆక్రమణలపై ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమణలను తొలగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పెద్ద చెరువు మొత్తం సర్వే చేయించి చుట్టూ పటిష్టంగా పెన్సింగ్ వేయించి పరిరక్షించాలని, భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మత్తు పదార్థాలకు పిల్లలు దూరంగా ఉండాలి : బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటేష్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 15): జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా బాల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూరు గ్రామంలో మత్తు పదార్థాలు అమ్మకం నిషేధం - బాలల సంరక్షణ గ్రామానిదే బాధ్యత అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ... గ్రామంలో బడి మానేసిన పిల్లలు ఎక్కువగా ఉన్నారని, మీరంతా సోషల్ మీడియా మరియు టెక్నాలజీ ప్రభావంతో పిల్లలు మత్తు పదార్థాలకు, మత్తు పానీయాలకు అలవాటు పడుతున్నారని , జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. పిల్లలు వీటికి అలవాటు పడకుండా తల్లిదండ్రు లు పిల్లలను , ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని, గ్రామాల్లో షాపు యజమానులు కూడా పిల్లలకు మత్తు పానీయాలను విక్రయించ రాదని అన్నారు. పిల్లలకు మత్తు పదార్థాలు విక్రయిస్తే తమకు సమాచారం, ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వికారాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారి వీరాంజనేయులు చెప్పారు. గ్రామాల్లో పిల్లలు ఎవరైనా దుర్భల పరిస్థితుల్లో కనపడితే చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా కానీ ఐసిడిఎస్ అధికారు లకు గాని సమాచారం ఇవ్వాలని బాలల పరిరక్షణ విభాగం అధికారి శ్రీకాంత్ సూచించారు. మత్తు పదార్థాలకు పిల్లలు దూరంగా ఉండాలని, జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటు నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, సి దబ్ల్యూ సి మెంబర్ సంగమేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రసన్నకుమార్, ఐసిపిస్ సోషల్ వర్కర్ వనమాల, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలల్లో మే 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్ మల్లేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 15): కార్పొరేట్ కళాశాలల్లో మే 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్ మల్లేశం విద్యా పేర్కొన్నారు.2024-25 సంవత్సరానికి గాను కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఈ మే 15 నుండి 30 లోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు . ఎస్సి ,ఎస్టి , బిసి మైనార్టీ , ఇ బిసి విద్యార్థులు https://telanganaepass.cgg.gov.in అనే వెబ్ సైట్ ద్వార సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తులు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశం మార్చి 2024 లో పదవ తరగతిలో ఉత్తీర్ణులు అయి జీపీఏ 7.0 ఆపైన సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలో, ఎయిడెడ్ పాఠశాలలో, బెస్ట్ అవైలేబుల్ పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో, గురుకులాల్లో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆన్ లైన్ ద్వార తమ పేర్లను తక్షణమే నమోదు చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మర్పల్లి, మేజర్‌న్యూస్ (మే 15): మర్పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామంలో కుత్బుద్దీన్ (33) అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం రాత్రి మృతి చెందాడు అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ససగారి కొండల్ రెడ్డి గారు కుత్బుద్దీన్ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించారు. బుధవారం స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. మాక్బుల్, సర్దార్, శ్రీనివాస్, జావిద్, ఆనందం గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుంది

- బిజెపికి ఓటేసిన ఓటర్ మహాశయులందరికీ ధన్యవాదాలు
- ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకి రాంచౌహాన్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే15): భారతదేశ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు మోదీ నేతృత్వం దేశానికి అవసరమని ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకి రాం చౌహాన్ అన్నారు. మండల కేంద్రం లో ఆయన మాట్లా డుతూమోదీ నేతృత్వంలో బిజెపి దేశ ప్రజలకు నూతన శకానికి నంది పలికేందుకు సిద్ధంగా ఉందని సనాతన ధర్మాన్ని రక్షిస్తూ దేశ ప్రజలకు సురక్షి తవంతమైన పలనా అందిస్తుందని ఆయన తెలిపారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మోదీ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలు మోదీ పాలనను కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.ముఖ్యంగా చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లోఅత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తున్నందుకు ఓటర్ మహాశయులకు పేధన్యవాదాలు తెలిపారు.

## నేడు మేడ్చల్ జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశం...

### జిల్లా పరిషత్ సిఇఓ దిలీప్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 15): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశం ఈ నెల16న, ఉదయం 11 గంటలకు మేడ్చల్ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీఈఓ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికు జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని, జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, పూర్తి సమాచారంతో ఈ సమావేశానికి సకాలంలో హాజరు కావాలని,జిల్లా అధికారులు అందరూ హాజరుకావాలని ఆయన సూచించారు.

## కేజీబీవీలో దరఖాస్తుల స్వీకరణ

### కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేనికిషన్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 15): కల్కచర్ల మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థినుల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేజీబీవీలో చేరేందుకు అనాథలు, బడి బయట చిన్నారులు, బడి మధ్యలో మానేసిన బాలికలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వలస కార్మికులు, తల్లిదండ్రుల్లో ఒకరే ఉన్న వారు, దారిద్రరేఖకు దిగువున ఉన్న బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9550335857 ఈ నెంబర్ ను సంప్రదించాలని చెప్పారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ విద్యార్థులు ఈనెల 16 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలి : జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి ఎన్. శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 15): ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 16 వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధిత కళాశాల లో వెయ్యి రూపాయల ఆలస్య రుసుంతో చెల్లించ వచ్చునని ఆయన తెలిపారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులు, కళాశాలల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తెలంగాణ ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఇంతకు ముందు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ పరీక్షలో అద్భుత ఫలితాలు



హైదరాబాద్, : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి 2024 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించింది. సమగ్ర విద్యా విధానం, అంకితభావంతో విద్యా సాధనలో ముందుంది.ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 12 కోహోర్ట్ మొత్తం 77.2 శాతం సగటు స్కోర్ సాధించింది. ఇందులో 67 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించారు. కామర్స్ స్ట్రీమ్‌లో యువ గణేష్ నార్నే అసాధారణంగా 95.4 శాతం స్కోర్‌తో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచారు. నేహా గిరీష్ కలగుడి 90.4 శాతం సాధించారు. సైన్స్ స్ట్రీమ్‌లో ఆదిత్య రామారావు 93 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. సామల కేదార్ రెడ్డి 92 శాతంతో ఉన్నారు. 12వ తరగతి టాపర్ యువ గణేష్ నార్నే మాట్లాడుతూ ముందుకు నడిపించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 10 సగటు స్కోరు 81 శాతంగా ఉంది. ముఖ్యంగా 69 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్లు సాధించారు. శ్రీరామ్ వేణు గోపాలన్ అసాధారణంగా 97 శాతం స్కోర్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనికా రస్తోగి, మనీత్ కౌర్ సంయుక్తంగా 95.6 శాతం స్కోర్‌తో రెండో స్థానంలో నిలిచారు. 10వ తరగతి టాపర్ శ్రీరామ్ వేణుగోపాలన్ మాట్లాడుతూ గణితంలో సరైన స్కోర్ రావడం పట్ల సంతోషిస్తున్నానన్నారు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలు ఎనలేని గౌరవాన్ని తెచ్చాయన్నారు. ఇది ఎంతో గర్వంగా ఉందన్నారు. బోర్డు పరీక్షలలో మా విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనతో పాఠశాల బలమైన సంస్కృతి హైలైట్ అయిందన్నారు. విజయం ఎప్పుడూ స్ఫూర్తిని పొందుతూనే ఉంటుందన్నారు. మా విద్యార్థులు పెద్ద కలలు కనేలా ఇది చేస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఓక్రిడ్జ్ నిబద్ధత తిరుగులేని దన్నారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లిలోని సీబీఎస్ఈ హెడ్ షాలినీ సింఘాల్ మాట్లాడుతూ అసాధారణమైన ఫలితాలతో పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు గణితం, ఇన్ఫర్మేటిక్స్ ప్రాక్టీస్‌లలో పరిపూర్ణ స్కోర్లు వారి అసాధారణ సామర్థ్యాలకు,ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం ఫలితం ఒక ప్రమాణాన్ని ఏర్పరుచుకుందన్నారు. నిరంతర అభివృద్ధిని కొనసాగించడాన్ని సూచించే 'కైజెన్' ధర్మాన్ని పాఠశాల ఉదహరించిందని తెలిపారు.

# ఎమ్మెల్యే దానం నాగేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను కార్పొరేటర్ మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు ముఖ్య నాయకులతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో జరిగిన ఎన్నికల సరళిని డేటా పూర్వకంగా వివరించి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎన్నికల్లో విజయం మనదేనని దానం నాగేందర్ తో అన్నారు. 6 గ్యారంటీల ప్రభావంతో బస్తీల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై పేదల ప్రభుత్వంగా నమ్మకం కలిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరు ప్రజలను బాగా ఆకర్షించిందని వివరించారు. ఇచ్చిన హామీలను దాదాపుగా వంద రోజుల్లోనే అమలు పరచడం కాంగ్రెస్ పార్టీ విజయంగా చెప్పారు. ఎమ్మెల్యేగా దానం నాగేందర్ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం ఉన్నందున ప్రచారంలో తమకు బ్రహ్మరథం పెట్టారని వెల్లడించారు. నాయకులు కొత్త పాత లేకుండా కలిసికట్టుగా ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపు కోసం బాగా కృషి చేశారని చెప్పారు. ఇదే పట్టుదల రానున్న జిహెచ్ఎంసి ఎలక్షన్లో సైతం చూపేందుకు నాయకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎలక్షన్ ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. డివిజన్లో జరిగిన ఎన్నికల తీరుపై సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కార్పొరేటర్ దంపతులను అభినందించారు. అనంతరం ఎన్నికల్లో తనకోసం అహోరాత్రులు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నయీమ్, యాదగిరి, ఇత్రాజ్, అశోక్, ప్రభాకర్, సర్ఫరాజ్, జైస్వాల్, సాయి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సుల సేవలు మరువలేనివి: చైర్మన్ బివి సత్య సాయి ప్రసాద్

ఎల్ బి నగర్,మేజర్ న్యూస్ ; నర్సుల సేవలు మరువలేనివని ఓజోన్ హాస్పిటల్స్ ఎండి బివి సత్య సాయి ప్రసాద్ అన్నారు. ఇంటర్నేషనల్ నర్సస్ డే సందర్భంగా బుధవారం ఆర్కే పురం లోని ఓజోన్ హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గరెత్ వైన్ ఓవేన్ ముఖ్యఅతిథిగా హాజరై నర్సులకు సర్వేకల్ క్యాన్సర్ ప్రివెన్షన్ ఫ్రీ వ్యాక్సిన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు ఆరోగ్యం గా ఉంటే నే అందరికీ మంచింది అని అన్నారు. గర్భాశయం ముఖ ద్వారా నికి సంబంధించిన 30 సంవత్సరాల పై పద్ద వారికి వస్తుందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రాకుండా అరికట్టవచ్చు అన్నారు. గర్భాశయ క్యాన్సర్ పై అందరికీ అవగాహన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మిస్ దీప్తి, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ పూజిత, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కుమారస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు కె.యం.ప్రతాప్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తమ్మిలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ఈ నెల 19న, 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ లో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ బాలమురుగన్ కుమారస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని తమిలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తమిలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టాయి స్వామి, ఉపాధ్యక్షులు గణేషన్, ప్రధాన కార్యదర్శి చిన్నస్వామి, సంయుక్త కార్యదర్శి ఆనందన్, కోశాధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగాయడం తో ఉల్లాసంగా గడుపుతున్న మురళిగౌడ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఎన్నికలు ముగయడం తో నేతలంతా రిలాక్స్ మూడ్ లో ఉన్నారు. దానం నాగేంద్రని గెలిపించడానికి తన అనుచరులతో ప్రచారం చేసిన జబ్లిహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ జి.మురళి గౌడ్ ఎన్నికలు ముగయడం తో తన స్వగ్రామం కరీంనగర్ కి వెళ్లి సేదతీరుతున్నారు. ఈ సందర్భంగా వేసవి తపాన్ని తగ్గించే తటి ముంజులు, తాటికాయలు తింటూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కొత్త సర్వీస్ కనెక్షన్ల నిర్వహణ పనుల కోసం 33/11 కేవీ బౌరంపేట సబ్స్టేషన్ నుండి నేడు ఉదయం 08.30 గంటల నుండి 09. 00 గంటల వరకు వెలువడే 11కేవీ ఏజీఎల్ ఫీడర్ లోని పలు ప్రాంతాలు ఎస్బిఐ కాలనీ మొత్తం ప్రాంతం, ఆర్ ఆర్ ఆర్ వైన్స్ ప్రాంతం, ఎస్ ఆర్ ఆర్ హైట్స్ వెంచర్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని ప్రగతి నగర్ విద్యుత్ శాఖ అధికారి ఏఈ డి. సమ్మయ్య కోరారు.

# వేడుక



మధుర గాయకుడు వైయస్ రామకృష్ణ పుట్టిన రోజు వేడుకలు త్యాగరాయ గానసభలో ఘనంగా జరిగాయి. **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# కార్యకర్తలకు కృతజ్ఞతలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ గెలువు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజు అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు ప్రచారం నిర్వహించి పార్టీ పట్ల నిబద్ధతను చాటుకోవడం హర్షనీయమన్నారు. డివి జన్ కార్పొరేటర్ జి మహా లక్ష్మి సూచనలు మేరకు తామంతా ప్రతి ఓటర్ను కలిసి కాంగ్రెస్ పథకాలను గడపగడపకు చేర్చామన్నారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో తారతమ్యాలు లేకుండా ప్రచారం నిర్వహించడం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పేదల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని ప్రకటించారు. ఈ ప్రజా ప్రభుత్వం పై అవాకులు చవాకులు పేలుతున్న ప్రతిపక్ష పార్టీ నేతలకు దానం నాగేందర్ విజయం చెంపపెట్టు లా మారనున్నదని ప్రకటించారు. ఇదే శక్తిని తాము రానున్న ఎన్నికల్లో సైతం ప్రదర్శించి డివిజన్ ను కాంగ్రెస్కు కంచుకోటగా తీర్చిదిద్దుతామని అన్నారు. పార్టీ అభ్యర్థి గెలువు కోసం ఈ ఎన్నికల్లో మహిళలు చేసిన ప్రచారం మరిచిపోలేనిదని గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తలందరి కృషితో దానం నాగేందర్ ఎంపీగా లక్ష మెజారిటీతో గెలవనున్నారని స్పష్టం చేశారు.

# చిక్కా దేవదాసుకు సహస్ర సేవా దురీణా బిరుదు ప్రధానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిక్కా దేవదాసు ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేనేత సామాజిక ఉద్యమ నాయకుడు ప్రముఖ సంఘ సేవకుడు రాజయోగి డా.చిక్కా దేవదాసు జన్మ దినోత్సవం వేడుకల సందర్భంగా బిరుదును ఆయనకు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ బహుకరించారు త్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షలు కళావేదిక లో కళానిలయం ఓంకార సత్సంగం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినోత్సవ వేడుకలను కార్యక్రమాన్ని నిర్వహించారు వివిధ రంగాల నుంచి ఎంపిక చేసిన పలువురు ప్రముఖులను చిక్కా దేవదాసు 2024 ప్రతిభా పురస్కారాలను కల్లేపల్లి రాజు నేత బండారి లక్ష్మి గాయనీ గాయకులకు ప్రధానం చేశారుప్రధానం వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వారిని గుర్తించి చిక్కా దేవదాసు ప్రతిభా పురస్కారాలతో సత్కరించి గౌరవించడం మంచి సంప్రదాయమని పెద్దలు అభినందించారు దేవదాసు సమాజ ప్రేమికుడని చిక్కా దేవదాసు తనవంతుగా సమాజానికి అందిస్తున్న సేవలు కొనియాడారు చేనేత కార్మికుల కోసం జాతీయస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం వారి సంక్షేమమే లక్ష్యంగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# 10వ తరగతి సిబిఎస్ఇ ఫలితాల్లో జూబ్లీహిల్స్ శ్రీచైతన్య విజయబావుటా





హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇటీవల వెలువడిన 10వ తరగతి సిబిఎస్ఇ ఫలితాల్లో జూబ్లీహిల్స్ శ్రీచైతన్య విద్యాసంస్థ అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజయకేతనం ఎగురవేసింది. ఈ విద్యా సంస్థలకు చెందిన నిహాల్ అనే విద్యార్థి 487 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా శ్రీనిధి 484, లోకేశ్ 480 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఇంకా 470కి పైగా 9మంది విద్యార్థులు, 450కి పైగా 29 మంది విద్యార్థులు మార్కులను సాధించి తమ ప్రతిభ చాటి చెప్పారు. ప్రధానంగా తెలుగు విద్యార్థులు నిహాల్, చేతన, చిద్విలాసినిలు 100కి 100 మార్కులు సాధించటం ముదావహం. వీరిని ప్రిన్సిపాల్ నిరోష, డీన్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ జయకుమార్, సి/ఎం ఇన్‌చార్జి సత్యనారాయణ, సివిల్స్ ఇన్‌చార్జి ప్రణీత్‌లు అభినందించారు. ప్రదానంగా 100కి 100 సాధించిన విద్యార్థులను తెలుగు విభాగాధిపతి ప్రసాదరావు, తెలుగు అధ్యాపకుడు దుర్గాప్రసాద్‌లు ప్రత్యేకించి ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఆంగ్ల శాఖాధిపతి సంధ్య, హిందీ శాఖాధిపతి మమత, గణిత శాఖాధిపతి విజయలక్ష్మి, భౌతిక శాస్త్ర శాఖాధిపతి సత్యనారాయణ, రసాయన శాస్త్ర శాఖాధిపతి రేష్మా లక్ష్మి, జీవశాస్త్ర శాఖాధిపతి రియాజ్, సాంఘిక శాస్త్ర శాఖాధిపతి ప్రణీత్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమానికి వన్నె తెచ్చారు.

# త్రైమాసిక, సంవత్సరానికి కేవీబీ ఆర్థిక ఫలితాలు వెల్లడి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముగిసిన మార్చి 31 2024 కి సంబంధించిన త్రైమాసిక సంవత్సర ఆర్థిక ఫలితాలను కరూర్ వైశ్యా బ్యాంక్ (కెవిబి) ప్రకటించింది.కెవిబి నికరలాభంలో 45 శాతం అభివృద్ధిని నమోదు చేసుకుందని కేవీబీ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ బాబు .బి చెప్పారు. అన్ని కాలాల్లోకి అత్యధికంగా రూ. 1,605 కోట్లు సాధించిందన్నారు.మొత్తం వ్యాపారం గత ఏడాది కన్నా 16.1 శాతం వృద్ధి సాధించిందన్నారు. త్రైమాసికలో 3.33 పెరుగుదల ఉందన్నారు.డిపాజిట్లు గత ఏడాది కన్నా16.3 శాతం వృద్ధి చెందిందని, త్రైమాసికలో 4.0 శాతం పెరిగిందన్నారు.రుణ చిట్టా గత ఏడాదికన్నా16 శాతం వృద్ధి చెందిందన్నారు. సిఎసిఎ గత ఏడాదికన్నా6.4 శాతం వృద్ధి చెంది, సిఎసిఎ నిష్పత్తి 30.4 శాతంగా నిలిచిందన్నారు. పిపిఒపి గత ఏడాదికన్నా 14.3 శాతం పెరిగిందని, త్రైమాసికలో 17.3 శాతం పెరిగిందన్నారు. ఎన్ఐఎం 4.19 శాతం గత ఏడాదికన్నా 1 బిపిఎస్, త్రైమాసికలో 4,19 శాతం పెరుగుదల నమోదయిందన్నారు. ఇతర ఆదాయాలు త్రైమాసికలో 56.9 శాతం, గత ఏడాదికన్నా 43.1 శాతం పెరిగింది అన్నారు. ఖర్చు, ఆదాయ నిష్పత్తి త్రైమాసికలో 46.6 శాతం కాగా, సంవత్సరంలో 48.3 శాతంగా నిలిచిందన్నారు. ఆర్ఒఎ త్రైమాసికంలో 1,76 శాతం గాను, సంవత్సరానికి 1.63 శాతం నమోదయిందన్నారు త్రైమాసికంలో ఆర్ఒఇ 18.17 శాతంగా , సంవత్సరానికి 15.98 శాతం గా నిలిచిందన్నారు.జిఎన్ పిఎ 1.4 శాతం, ఎన్ఎన్ పిఎ 0.40 శాతం, ,,మూలధన పరిపూర్ణతా నిష్పత్తి (సిఆర్ఎఆర్) 16.67 శాతం ఉండగా, సిఇటి 1 నిష్పత్తి 15.46 శాతం నమోదయిందన్నారు. 2024 ఆర్థిక సంవత్సరానికి క్రెడిట్ కాస్ట్ కొత్త స్థాయిలో అతి తక్కువగా 65 బిపిఎస్‌గా వుందని, వివిధ అంశాలు సరైన రీతిలో సాగుతున్నందున ఇప్పుడు తాము ప్రగతి మార్గంలో ఉన్నామన్నారు. మేం స్థిరంగా కృషి చేసిన ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎప్పుడూ లేనంత ఎక్కువగా రూ. 1,605 కోట్ల వార్షిక నికరలాభం సాధించగలిగామని చెప్పారు.

## జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆర్థిక సంవ్సరానికి గాను అత్యధిక ఆదాయాన్ని ఆర్జించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వేగంగా అభివృ ఎద్ధి చెందుతున్న డైనమిక్ స్టీల్ ట్యూబ్ తయారీ సంస్థ, ఇది బ్లాక్ స్టీల్ పైపులు, ప్రీ-గాల్వనైజ్డ్ మరియు గాల్వనైజ్డ్ స్టీల్ పైప్స్, పెద్ద వ్యాసం కలిగిన స్టీల్ ట్యూబ్లు మరియు పైపులు మరియు బోలు నిర్మాణాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. 10 మే 2024న జరిగిన బోర్డ్ మీటింగ్లో కంపెనీ క్యు4 మరియు ఎఫ్. వై 24 ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జెటిఎల్ పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ప్రణవ్ సింగ్లా మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం (24 ) లో అత్యధికంగా 3,41,846 ( ఎం.టి.పి. ఏ ) అమ్మకాలను సాధించడం ద్వారా జెటిఎల్ పరిశ్రమలు అత్యంత గుర్తించదగిన విజయాల్లో ఒకటిగా నిలిచాయి మరియు ఆదాయం అధికంగా సాధించిందని పేర్కొన్నారు. .



కాప్రా,మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ మెయిన్ రోడ్ జే.బీ. గార్డెన్స్ పక్కనమదర్ హుడ్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ లుముఖ్య అతిథి లుగా హాజరయ్యారు. . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ యజమాని డాక్టర్. షేక్ రఫియా గైనకాలజిస్టు మంచి సేవా స్ఫూర్తి గల మంచి వ్యక్తి అని ఈ హాస్పిటల్ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని, సామాన్య ప్రజలకు సేవా స్ఫూర్తితో తక్కువ ఫీజులతో మంచి చికిత్స అందించాలని, హాస్పిటల్ ప్రజల నుండి మంచి ఆదరణ పొంది ముందుకు సాగాలని కోరారు. స్థానిక ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని దానికి అనుగుణంగా నూతనంగా అధునాతన స్కానింగ్ యంత్రాలు ఏర్పాటు చేసి తక్కువ ఫీజులతో సేవలందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, జయపాల్, చంద్రశేఖర్, నిసార్ అహ్మద్ గోరి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# డ్రింక్ప్రైమ్లో సిడ్బీ వెంచర్స్ పెట్టుబడి

## - ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరే లక్ష్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్లో వాటర్ ప్యూరిఫైయర్ పరిశ్రమలో సుదీర్ఘ అనుభవం ఉన్న డ్రింక్ప్రైమ్లో సిడ్బీ వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్ (ఎస్వీసీఎల్) పెట్టుబడి పెట్టింది. డ్రింక్ప్రైమ్ ముప్పై ఏళ్ల నుంచి ఉంది. దేశంలోని అపెక్స్ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్ సిడ్బీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ద్వారా మద్దతు ఇస్తుంది. ఈ సందర్భంగా డ్రింక్ప్రైమ్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో విజయేందర్ రెడ్డి ముత్యాల మాట్లాడుతూ మా పెట్టుబడిదారుల సమూహంలో సిడ్బీ వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్ చేరినందుకు సంతోషిస్తున్నామన్నారు. మాపై ఉంచిన విశ్వాసం డ్రింక్ప్రైమ్ తాగునీటి పరిశ్రమకు సంబంధించిన వినూత్న విధానానికి బలమైన ఆమోదం మాత్రమే కాదని, మా అసాధారణమైన వృద్ధి ప్రయాణంలో విశ్వాసం కూడా అన్నారు. సిడ్బీ వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్ సీనియర్ ఫండ్ మేనేజర్ దేబ్రాజ్ బెనర్జీ మాట్లాడుతూ డ్రింక్ప్రైమ్ బృందంతో కలిసి పని చేయడానికి సంతోషిస్తున్నామని తెలిపారు. భారతదేశపు ప్రముఖ వాటర్టెక్ బ్రాండ్గా మార్చడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రత్యేకమైన ఆఫర్లు కూడా అందజేస్తామన్నారు. అందరికీ స్వచ్ఛమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన తాగు నీటిని అందించే లక్ష్యంతో ఉన్నామన్నారు. డ్రింక్ప్రైమ్ సహ వ్యవస్థాపకుడు, సీవోవో మనస్ రంజన్ హోటా మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక పెట్టుబడి డ్రింక్ప్రైమ్కు విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడానికి సహకరిస్తుందన్నారు. మా వినూత్న ఉత్పత్తి పోర్ట్ఫోలియోను అభివృద్ధి చేయడానికి ఇఇ ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు. ఈ సందర్భంగా పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరత్ జైసింఘని మాట్లాడుతూ దశాబ్దాలుగా స్తబ్దతగా ఉన్న పరిశ్రమలో మార్పును సృష్టించడం చూశానన్నారు. అందుకే డ్రింక్ ప్రైమ్లో నా పెట్టుబడిని రెట్టింపు చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. అందరికీ సురక్షితమైన త్రాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలనే దాని మిషన్కు దగ్గరగా వెళ్లడానికి విస్తరణ ప్రణాళికలతో, డ్రింక్ప్రైమ్ తన సిరీస్ నిధుల సేకరణ కోసం సిద్ధమవుతోంది.



కాప్రా, మేజర్ న్యూస్.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పల్లె దవాఖానలో 15 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు, ప్రెగ్నెన్సీ మహిళలకు ఇమ్యునైజేశన్ కోసం ప్రతి బుధవారం నిర్వహించే వాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్. ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కోసం అనుబంధ సంస్థ ఏర్పాటు

Standard Capital
Markets Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఇన్సూరెన్స్ (బ్రోకర్స్) రెగ్యులేషన్స్, 2018 కింద డైరెక్ట్ బ్రోకర్గా వ్యవహరించేందుకు అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఇటీవల, కంపెనీ బోర్డు 1% చొప్పున ప్రత్యేక డివిడెండ్ ప్రకటనను ఆమోదించింది. అర్. ఈ ముఖ విలువ కలిగిన 26,00,00,000 ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూకి కూడా బోర్డు ఆమోదం తెలిపింది. స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ అనేది ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టార్లో అగ్రగామిగా ఉంది. ప్రతి క్లయింట్ యొక్క ప్రత్యేకతను ఆలింగనం చేసుకుంటూ, వ్యక్తిగతీకరించిన, వృత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృషి చేస్తుంది. ప్రతి పరస్పర చర్యలో చైతన్యాన్ని వెదజల్లుతూ అత్యుత్తమ వృత్తిపరమైన నిబంధనలు మరియు అభ్యాసాలకు కఠినంగా కట్టుబడి, ప్రతి క్లయింట్కు ఇది అచంచలమైన నిబద్ధతను సమర్థిస్తుంది. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుంది, ఇది పోటీతత్వాన్ని మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుంది. వారి మద్దతుతో, ఖాతాదారులు తమ లక్ష్యాలను గందరగోళం లేదా ఆందోళన లేకుండా నమ్మకంగా కొనసాగించగలరు. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం, కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను పొడిగిస్తుంది.

# సిబిఎస్ఇ ఫలితాల్లో పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 15): సీబీఎస్ఇ పదవ తరగతి ఫలితాల్లో బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. సీబీఎస్ఇ బోర్డు 2023-24 విద్యా సంవత్సర పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. పాఠశాల విద్యార్థులు ఆర్. ఐశ్వర్య 97.6, ఎన్. శ్రీ మానస రెడ్డి 97. 2, అర్పిత్ సింగ్ గడోడియా 97 శాతం మార్కులతో అసాధారణ ప్రతిభను కనబరిచి టాపర్స్ గా నిలిచారు. వీరితో పాటు 34 మంది విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించగా మిగతా వారు 69 శాతం మార్కుల వరకు పొంది పాఠశాల ఖ్యాతిని ఉన్నత శిఖరాలకు చేర్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్లా కొమరయ్య, డైరెక్టర్ సునీల్ కుమార్, సీఇవో మల్లా యశస్వి, ప్రిన్సిపాల్ తనూజలు విద్యార్థులను అభినందించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అవిశ్రాంత కృషి, విద్యార్థుల ఆసక్తి, అంకిత భావం, కఠోరదీక్ష తో ఉత్తమ ఫలితాల సాధ్యమయ్యాయని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి గాను అత్యధిక మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

# ఘనంగా వీరభద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





తాండూరు రూరల్, మేజర్న్యూస్ (మే 15): తాండూరు మండలం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులోని పురాతనకాలం నాటి వీరభద్రేశ్వరస్వామి య బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. మంగళవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం 4.21 గంటలకు స్వామివారి పల్లకిసేవా, 6.5గంటలకు అగ్నిగుండ ప్రవేశం, ఉద యం 11.21 గంటలకు పార్వతిపరమేశ్వరుల కల్యాణం, సాయంత్రం 6.5 గంటలకు రథోత్సవం కార్యక్రమం కన్నుల పండువగా జరిగాయి. ఈ కల్యాణాన్ని మడపతి మల్లయ్యస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్యాణంలో వధువు పార్వతిదేవి తరపున జి.విజయ్కు మార్, విజయలక్ష్మి, వరుడు పరమేశ్వరుని తరపున శ్రీనివాస్ రెడ్డి, యశోధ దంపతులు కల్యాణం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భ క్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6.5 గంటలకు దేవాలయ ప్రాంగణం నుంచి కొద్ది దూరం వరకు శ్రీవీరభద్రేశ్వురునికి జై అంటూ జయజయ నినాదాలు చేస్తూ భక్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, రాంచందర్, విజయ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయుడు పురుషోత్తంరెడ్డి, సాయి రెడ్డి, నారాయణ, శ్రీనివాస్, సాయిలు, మల్లప్ప, కాంగ్రెస్ నాయకులు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు దేవాలయంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిరిగిరిపేట్ వీరేందర్రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజప్పగౌడ్, రాంలింగారెడ్డి, గౌడి వెంకటేశం, సంగ ప్పతోపాటు ఎస్ఐసీ వీరేశం,



ఉపాధ్యాయులు జొన్నల వినోద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉత్తమ క్రీడాకారుడిగా ఎదగాలి

▶▶ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

▶▶ క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేసిన కేఎల్ఆర్

కందుకూరు, మేజర్ న్యూస్ (మే 15): ఉత్తమ క్రీడాకారుడుగా ఎదిగి దేశానికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. మండల పరిధిలోని సాయిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ఊటు ప్రేమ్ కుమార్ కిక్ బాక్సింగ్ కోచ్ మల్లేష్ పర్యవేక్షణలో పూణే నేషనల్ బాక్సింగ్ కిక్ బాక్సింగ్ అకాడమిలో ఆడటానికి ఎంపికయ్యాడు. దీనికి అయ్యే ఖర్చులు త్రి ఈవెంట్స్, లైట్ కాంటాక్ట్, పాయింట్ ఫైట్ మ్యూజికలు పాము ఈవెంట్స్ దీనికయ్యే ఖర్చులు వీళ్ళు భరించలేము అని కుటుంబ సభ్యులు కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు సత్తినేని వెంకట్రామ్ రెడ్డిల ఆధ్వర్యంలోమహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మ రెడ్డికి వివరించారు. క్రీడాకారుడు ప్రేమకు అయ్యే ఖర్చులను కెఎల్ఆర్ మానవతా దృక్పథంతో



ఆలోంచించి ఈవెంట్ కు అయ్యే మొత్తం ఖర్చు ఇస్తానని హామీ ఇచ్చారు. దానికి కుటుంబ సభ్యలందరు కెఎల్ఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సురసాని వీరా రెడ్డి,కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,బొమ్మకూరు ప్రశాంత్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులు ఎగ్గిడి జగదీష్, కందుకూరు గ్రామ అధ్యక్షులు గాదె కుమార్ పాల్గొన్నారు.

# మోడీ సంక్షేమ పథకాలే చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం



కందుకూరు, మేజర్ న్యూస్ ( మే 15) ప్రధాని నరేంద్ర మోడి అమలు చేసిన సంక్షేమ పథకాలే చేవెళ్లలో ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్రెడ్డి విజయం తథ్యమని మండల బీజేపీ ఉపాధ్యక్షుడు సోమరాజు వెంకటేష్ అన్నారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ సంక్షేమ పథకాల ద్వారా మన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక లక్ష మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపడతాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసన్న గారి వెంకటరెడ్డి, గంగుల వెంకటరెడ్డి, బాణావతి శీను నాయక్, నారమోని పర్వతాలు, ప్రవీణ్ యాదవ్, నారమోని జంగయ్య, తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలు అవుతున్న యువతతో సమాజం చెడిపోతుంది....!

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 15):గంజాయి కి బానిస అయిన యువతతో సమాజం పూర్తిగా సర్వనాశనం అవుతుందని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలోనీ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ.... ఇటీవల మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట మున్సిపల్ కార్పొరేషన్ చెందిన ఒక యువకుడు గంజాయి కి అలవాటు పడి గత రెండు రోజుల నుండి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడం అదేవిధంగా నిమ్స్ ఆసుపత్రిలో మరో యువకుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడడం బాధ కలిగించే అంశాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. అటు పోలీసు శాఖనా ఇటు ప్రజలు ఎన్నుకున్న రాజకీయ నాయకులా ఈ గంజాయిని నిర్మూలించే వారు లేరా అని ప్రశ్నించారు.....? కొన్ని శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో అటు పోలీసు శాఖ ఇటు ఎక్సైజ్ శాఖ అధికారులు సందిగ్ధంలో కొట్టు మిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు లేని గ్రామాలు ఆసుపత్రులు లేని గ్రామాలు పోలీస్ స్టేషన్ లేని గ్రామాలు ఉన్నాయి కానీ గంజాయి లభించని గ్రామం అంటూ లేదని మద్యం కంటే సులభంగా గంజాయి లభించడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. ఈ గంజాయికి నిరుపేదలు అధిక సంఖ్యలో ధనవంతులు కొద్ది సంఖ్యలో బానిసలు అవుతున్నారని, వీటిని నిర్మూలించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు .మహేశ్వరం నియోజకవర్గం నుండి శాసన సభ్యురాలిగా ఎన్నికైన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ విషయంలో శ్రద్ధ వహించి అన్ని శాఖలను సమన్వయపర్చి గంజాయి మత్తు నుండి యువతను కాపాడాలని డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ సబితా ఇంద్రారెడ్డిని కోరారు. బడంగ్పేట్, మీర్పేట్ కార్పొరేషన్ నుండి దాదాపు 78 మంది ప్రజా ప్రతినిధులు (కార్పొరేటర్లు) పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులను బడంగ్పేట్ కార్పొరేషన్ కు సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ అధికారులను ఏసీపి లతో ఒక వేదిక చేసి మత్తుకు బానిసలు అవుతున్న యువతను ఆ యువతకు కౌన్సిలింగ్, వారికి సప్లై చేస్తున్న వారిని సేదించి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి కుటుంబం లోనున్న యువతలను తల్లిదండ్రులు చెడాలవాట్లకు గురికాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.